గోలకొండ పత్రిక

(అర్ధవారం) ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N 45 — హైదారాబాదు—దక్కన్. — REGISTERED No M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౩ శనివారము. (౧౮ జూన్ ౧౯౨౭) { సంచిక ౧౩.

బంగాళములో పాశ్చాత్య సంస్కృతి

శ్రీయుత సురేంద్రనాథ మల్లికుగారు

లండనులోని సెక్రటరీ ఆఫ్ స్టేటు కౌన్సిలు మెంబరగు సురేంద్రనాథమల్లికుగారు అచటి తూర్పు ఇండియా సమితి యెదుట యిట్లుపన్యసించిరి. బ్రిటిషు వారికి ఇండియాతో సంబంధము వర్తకరీత్యా ౧౬౦౦ సం॥ నుండి ప్రారంభమైనది. మొగలాయి చక్రవర్తుల యనుజ్ఞను తీసుకొని తూర్పుఇండియా వర్తకసంఘము వారు సముద్రతీర నగరములలో వర్తక స్థానములు లేక గిడ్డీలు స్థాపించినారు. కాని హిందూదేశములో బ్రిటిషు పరిపాలన బంగాళా నవాబును ౧౭౫౭ సం॥ ప్లాసీయుద్ధములో నోడించుటతోడనే ప్రారంభమైనది. నిజముగా కంపెనీ రాజ్యరికము ౧౭౬౫ సం॥ నుండి ౧౮౫౮ సం॥ వరకు ౯౩ సం॥ లు జరిగినది. ౧౮౫౭ లో బ్రహ్మాండమైన సిపాయీ కలహము ప్రజ్వరిల్లెను. ౧౮౫౮ లో పార్లమెంటు శాసనముచే భారతవర్షమునంతను బ్రిటిషు సామ్రాజ్య కిరీటమునకు క్రిందఁ జేర్చిరి. అప్పటినుండి యీ దెబ్బది సంవత్సరములు ఇండియాయును దానిలో అతిముఖ్య భాగమగు బంగాళమును ఆంగ్ల కిరీటముచే పాలింపబడుచున్నది. ఇంతకాలము నుండ బ్రిటిషువారు తమ శాసనమును, విద్యను, యోగ్యతను, ప్రజ్ఞను బంగాళము యొక్క మతసాంఘిక రాజకీయ ఆర్థిక వాఙ్మయ విషయములలో వినియోగించుచుండెడివారి వంగదేశము యొక్క సాంఘిక ఆచారములు క్షీణింపగ క్రమముగా మెల్లమెల్లగానే పాశ్చాత్య సాంప్రదాయములు వ్యాప్తినొందుటకు కారణమైనది. అవశ్యకారణమును, ఆత్మ ప్రత్యయమును వదలగుడ కొనక కు శక్యముగాకుండ యీ పురాతన హిందూ సంఘము బంధించెను. సంఘములోనున్న అవినీతిమేఘ తరతరములనుండి యథేచ్ఛగా వచ్చుచుండెను. దురాచారములను పారద్రోలుటకు పైనుండి సమర్థత గల్గిన విజ్ఞానిక ప్రబోధము రాదయ్యె. వంగ హృదయము, భావ్యత నిరూపణగాని సాంఘిక నిరంకుశత్వముచే ప్రచండ రూపము దాల్చెను. సహగమనము మొదలగు అనర్థదాయకమగు ఆచారములు పెకలింప వీలులేనిదై ప్రజలను పీడించుచుండెను.

భగవద్దత్తము

అజ్ఞతాయుత విగ్రహారాధన ప్రబలమయ్యెను. ఆచారములు సాంప్రదాయములు యనునది ప్రజలయొక్క హృదయ తేజమును హరించెను. మహాజనులు సాంఘిక దురాచారములను పోగొట్టుమని పరమేశ్వరుని ప్రార్థింపగా ఆ కరుణాసముద్రుడు వర్తకము పేరట బ్రిటిషువారిని యిండియాకు బంపెను. భగవత్సంకల్పము వలననే ఇంగ్లీషువారికి భారత సామ్రాజ్యము సంప్రాప్తమయ్యెను. వర్తకము పేరట అనేక జాతులవారు విదేశాలనుండి వచ్చిరి. అందు కొందరు యుద్ధములలో కూడ పాల్గొనిరి. కాని విశాల హృదయములగు బ్రిటిషువారికే భగవంతుడు దయచేసెను. తొలుకొల్ల పాశ్చాత్య సాంప్రదాయ స్వీకరణచే బంగాళ మమితానందముతో యుద్యమించి వాటి మహోపయోగముల నుపొందెను. ఆ పాశ్చాత్య సాంప్రదాయములు మూడు విధములు. ౧ బ్రిటిషు పరిపాలన ౨ పాశ్చాత్య విద్య ౩ క్రైస్తవ మతబోధక సంఘములు. రాజకీయ విషయములలో వంగీయులు ప్రారంభమున బ్రిటిషు రాజకీయ జీవనముతో సంబంధము కలుపుకొనిరి. సామ్రాజ్యముల తీరుబడి మెకాలే కర్జను పరిపాలనతో ఆంగ్ల విద్యాభ్యాసపు ముగిసిన ప్రజా శక్తియొక్క మహిమను యనంతమని గ్రహించిరి పాశ్చాత్య దేశములలోని ప్రజాస్వామ్య పరిపాలనా విధానము అతి దివ్యముగా నున్నదని చూచి మోహించిరి. ప్రజాప్రాతినిధ్య పద్ధతిలో గొప్ప మహిమ కలదను నిశ్చయమునకు వచ్చిరి.

వారన్ హేస్టింగ్సు

గంభీర మైనట్టియు మహోన్నతోద్దేశములు కలిగినట్టియు మొట్టమొదటి ఇండియా గవర్నరు జనరల్ హేస్టింగ్సుదొర, బ్రిటిషు పార్లమెంటులోని సామాన్య ప్రజాప్రతినిధులగు బర్కుగారిచే విశ్వాసఘాతుక నేరము మోపబడి విచారింపబడెనుట బంగాళీయుల మేధాకౌశల్యము కలిగి ప్రజాపాలన తత్త్వము వారి హృదయములను నాటెను. ౧౮౩౧లో మొదటి ఇంగ్లీషు కళాశాల వంగదేశములో స్థాపింపబడిన తరువాత ఇరువది సంవత్సరములకు [illegible] గారు వంగ యువకులలో ప్రజాప్రాతినిధ్య విధానము కోరతగినదని [illegible] ముగ్రహించెను.

ప్రజాప్రాతినిధ్య పరిపాలన

ఆంగ్లవిద్య వ్యాప్తియగుచున్నకొలదియు ప్రజాపాలన కావలెనని వంగీయులు కోరజొచ్చిరి. ఈ వాంఛ కలిగినది కేవలము మిల్టను బర్కు మున్నగువారల యుద్గ్రంథ పఠనము వలననే కాదు. బంగాళములో కొందరు ఆంగ్లేయుల ప్రోత్సాహము నాడు భూమి యుండుట చేతనే రాజకీయ స్వాతంత్ర్యవాంఛా పరిణామము పొడచూపెను. జోదార్య ప్రఖ్యాతవక్తయును జార్జి థాంప్సన్ గారు ౧౮౪౩లో బంగాళము వచ్చెను. అతడు సంక్షుభితమైన జీవనములో కీర్తి నంతమైన ప్రాముఖ్యతను వహించి దేశీయుల భావాభివృద్ధికై నిరంతరము కృషిచేసెను. ౧౮౫౧లో భూస్వాముల సంఘమేర్పరచి క్రమముగా బ్రిటిషు భారత సమితిగా మార్చెను. క్రమముగా హరిశ్చంద్ర ముఖర్జీ రాము గోపాలఘోషు గార్లు నాయకులైరి. వారు ప్రజల యొక్క స్వాతంత్ర్యముల కొరకై పోరాడిరి.

ముఖర్జీ గారు హిందూ పేట్రియటు పత్రికను స్థాపించి సమర్థతతో నడిపించెను. అప్పుడు కొంతవరకు ప్రభుత్వ వంగజాతిని అతిగా పొగడి యుండెను. రామ గోపాల ఘోషు రాజకీయాభిమానమునకు ప్రసక్తి. ఇట్టి మహాపురుషులు, కొలది కాలములో చేరినతజీవులైరి. ఈ సంఘము వారు గూడ వంగరాజకీయములలో చేర్చిరి. అంతే కాక బ్రహ్మసమాజ ఉద్యమము బంగాళములో ప్రారంభమైనది. దానివలన ఆంగ్లవిద్య పాశ్చాత్య విజ్ఞానము అపారముగ వృద్ధియయ్యెను. బ్రాహ్మసమాజము వంగ భూమియందంతయు చిన్నలు పెద్దలలో గూడ ప్రాకినది. వర్ణధర్మము, సముద్రయాన నిషేధము మొదలగు [illegible] ఆంగ్లదేశమునకు స్వాతంత్ర్య వాయువులను పీల్చుటకై వంగ యువకులు పోవుచుండిరి. సురేంద్ర నాథ బెనర్జీ గారు బంగాళమునకు క్రొత్త ఇండియా [illegible] రాజకీయ రథసారథి యాయెను. అతను భారత జాతి యతను నిరాక్షేపణీయమైన జనకుడు. సురేంద్ర నాథుని నిరంతర పరిశ్రమ, అసాధారణ ప్రజ్ఞ [illegible] శక్తి, గుణ గ్రహణములు శక్తి కలిగినవాడు [illegible] ఇండియా ఆత్మ గౌరవముగల రాజ్యముగా [illegible] న్న అది బ్రిటీషు సంబంధము కలవేయు [illegible] చెప్పెను. [illegible] స్వరాజ్య [illegible] చెను ౧౮౭౬లో ఇండియను అసోసియేషను [illegible] లో స్థాపించెను. అతని స్నేహితులు [illegible] కలిసి [illegible] శమంతయు ఏకజాతిగా పరిణమిల్లవలెనని అతని యాశయము. భారత జాతి తరఫున ఇంగ్లండునకు రాయబారము బంపెను.

జాతీయ మహాసభ

బంగాళముయొక్క ఇతర చరిత్ర యంతయు ౧౮౮౫ లో ప్రారంభమైన భారత జాతీయ మహాసభయే. వంగరాజకీయ నాయకులలో వి. సి. బోనర్జీ, మనోమోహన ఘోషు, లాల్మోహన ఘోషు, కృష్ణదాసుపాల్, భూపేంద్ర నాథబోసు, సత్యేంద్ర ప్రసన్నసింహ ప్రభువుగార్లు సురేంద్ర నాథునితో పాటు పనిచేసారే. తరువాత చిత్తరంజనదాసు వచ్చి మహాత్యాగముతో నాయకత్వము వహించెను. ౧౮౩౦లో రాజా రామమోహనరాయలు పార్లమెంటు యేర్పరచిన విచారణ సంఘము యందు సాక్ష్యమిచ్చుచు, సమర్థులైన భారతీయులకు ఉన్నతాధికారముల నిమ్మనెను. బంగాళములో తరువాత వచ్చినవారు ఉన్నతాధికారముల నాక్రమించుటచే పరమార్థముగా చేర్చరచుకొనిరి. ౧౮౮౫లో మొదటి కాంగ్రెసు మహాసభ వి. సి. బోనర్జీ గారి అధ్యక్షతక్రింద ఎం. సి. హ్యూం గారి నాయకత్వంలో జరిగెను. కాంగ్రెసు, ప్రజల తరపున ప్రభుత్వమును రాజకీయ సంస్కరణముల నిమ్మనుచు కోరజొచ్చెను. ఇండియా ప్రభుత్వము వారును ఆంగ్లోయిండియన పత్రికలును కాంగ్రెసు వాంఛల కిష్టపడకుండిరి. ఆరంభమున మొదలు మరి యిరువది యైదు సంవత్సరములలో కాంగ్రెసు సమస్త దేశములను సంపాదించుకొని ఇండియా [illegible] దేశాభ్యుదయమునకు పాశ్చాత్యరాయితి [illegible] ప్రజాప్రాతినిధ్యము కలిగినట్టియు దొరతనమునకై పోరాడి సంపాదించెను. ఇదియే (ప్రజాపాలన సూత్రమే) పాశ్చాత్య సంపర్గతయొక్క యుత్కృష్ట భారతమునకు పాశ్చాత్యవిద్యను ప్రసాదించిరి

క్రైస్తవాదర్శము

బ్రిటీషువారు బంగాళమునకు రాక పూర్వము దేశమునకు మతకీయ పరిస్థితులుచ్చ దశయందుండెను.

హిందువులలో వైష్ణవ శాక్తేయ మతములు వ్యాపించి కేవలము విగ్రహారాధనయే ప్రధానముగా నుండెను. భారత జాతియే వేదాంతము వలన ప్రసిద్ధి చెందెనో అవిజ్ఞానము సంస్కృతి పరిజ్ఞాన లేమిచే నశించి ఆచారములకు ప్రాముఖ్యత వచ్చి అవినీతి ప్రబలెను. బ్రాహ్మణుల యాధిక్యత మెండాయెను. వంశ పరంపరా గురువులైన వారే నిజమైన దేవతలుగా మారిరి. ఇట్టి పరిస్థితులలో క్రైస్తవ మిషనరీలు బంగాళము ప్రవేశించిరి. వంగీయులలో విశేష సంఖ్యాకులు క్రైస్తవ మతమును పుచ్చుకొన ప్రారంభించిరి. ఈ సందర్భ సమయములో రాజా రామ మోహన

ర యొలుదయించి హిందుమతములలో మత సాంఘికాది సంస్కరణములను ప్రారంభించెను. రామ మోహనుడు విగ్రహారాధనను దూషించుటచే తండ్రి యింటినుండి వెడలగొట్టెను. ౧౮౨౮ లో రాయలు బ్రహ్మసమాజమును కలకత్తాలో స్థాపించెను. అతని వెనుక ఆంగ్ల విద్య నభ్యసించిన వారతని మతము ననుసరించిరి. రామ మోహన రాయలు డాక్టరుడఫ్ గారిని యాహ్వానించి, పాశ్చాత్య విద్యా ప్రబోధము గావించెను. మొట్టమొదట కె. ఎం. బెనర్జీ గారు క్రైస్తవ మతములో కలిసిరి, విద్యావంతులైన వారిలో రామ మోహనుడే ఇంగ్లండుకు పోయినవారిలో ప్రథముడు. అతడచ్చట యూనిటేరీ చర్చిలో కలసి బ్రిస్టలు పురమున ౧౮౩౩ లో మృతినొందెను. రాయలు మరణానంతరము కొంత కాలము నతికీయ స్వభావ బంగాళములో కలిగి హిందూ మతమునన అసహ్యత జనించి నిరీశ్వర వాదము ప్రబలెను. అప్పుడు మహర్షి దేవేంద్రనాథ ఠాగూరుగారు రామ మోహన రాయుల బ్రహ్మ సమాజ మతమును సాగింప దీక్ష వహించెను. తరువాత క్రైస్తవ మత ప్రియుడగు కేశవ చంద్రసేను "న్యూడిస్పెన్ సేషను చర్చి" యను నామముతో విశ్వ భారత మతమను బ్రహ్మ సమాజమును నడపెను. హిందూ మతముయొక్క స్వరూపమే మారిపోయి నామక హిందూ ధర్మముతో బ్రహ్మ సమాజము పూర్తియైన క్రైస్తవ సిద్ధాంతములతో నడచుచుండెను. ఇంతలో హిందూమత పునరుద్ధరణ కొరకై రామకృష్ణ పరమహంస, వివేకానందస్వామి యనతరించి ప్రచండ ప్రచారము సలిపిరి. కాని అవి కొంత కాలమే నిలచినవి. థియాసఫీ (దివ్యజ్ఞానము) కూడ కొంతవరకు బయలు దేరెను గాని అంతగా నియమైనది కాదు.

విద్య

బ్రిటిషు పరిపాలనకు పూర్వము బంగాళమున నవద్వీపము (నదియా) లో యుత్తమ విద్యా పీఠముండెను. అది యంతయు ఆధ్యాత్మిక విద్యయే. సామాన్యముగా ప్రతి గ్రామములోను పాఠశాల లుండెడివి. కాని సర్వ సామాన్య ప్రజావిద్య బ్రిటిషువారు వచ్చి నిదపటనే యేర్పడినది. రాజ ప్రతినిధి వారనుహేస్టింగ్సు ప్రాచ్యవిద్యా కళాశాలను కాశీలోను కలకత్తాలోను స్థాపించెను. మెకాలేదొర రామ మోహన రాయుల సహాయ్యముతో సాహసించి పాశ్చాత్య విద్యను అమలులోనికి తెచ్చెను. ప్రభుత్వోద్యోగముల కొరకు వంగజాతి ఆంగ్ల విద్య విశేషముగా నభ్యసించ మొదలిడెను. ఇంతలో విక్టోరియా రాణి ప్రకటన కలకత్తా విశ్వ విద్యాలయ స్థాపనవచ్చినది. ఈ మహా విద్యాలయములో జగదీశ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్రరాయి, ఏ. ఎం. బోసు, ఏ. ఎన్. సరస్వతి అశుతోషము ఖర్జి, ఎం. ఎన్. సహా వంటి మహా వ్యాపులను సృష్టించెను. ఇది అరక యుగముగాను పాశ్చాత్య దేశములలో శాస్త్రీయ విద్యపై విద్యార్థులను పుట్టించి, క్రమ్మరిక బడినది బంగ విద్యార్థులు గాడ జీవులసే కల్పనములో పక్ష పాత్ర ... ప్రాపకములను ... [illegible]

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి

(దక్షిణ) హైద్రాబాదు

ఈ సంఘము నిమ్న జాతుల యున్నతికొరకు గత ౨౨ సంవత్సరములనుండి వివిధ నామములతో పనిచేయును, ఇటీవల ౧౯౨౨ వ సంవత్సరమున గొప్ప కాన్ఫరెన్సు గావించి, హిందూదేశ వివిధ ప్రాంతములనుండి ఆదిహిందూ నాయకుల నాహ్వానించి సక్రమ పద్ధతులపై నడిపించుటకు ఈ క్రింద నుదాహరించిన విధముల ఆర్థిక, నైతిక, విద్యా విషయములందు సేవ జేయుచున్నది.

విద్యా

ఆదిహిందూ బాలబాలికలకు విద్యాభ్యాసము కొరకు వివిధ స్థలములయందు పాఠశాలల నిర్మించి విద్యాదానము గావించ బడుచున్నది. విద్యా విషయములందు అనుభవముగల సభ్యుల కమేటీ ప్రత్యేకము గాగలదు. సక్రమ పద్ధతులపై పాఠశాలలను నడుపుటకు కమేటి సభ్యుల అమూల్యమైన ఆలోచన లాభములను బడయుచున్నాము.

సాంఘిక సేవ

జాతిమత భేదము లెంచక మనుష్య మాత్రులకు సేవ జేయుటకొరకు "స్వస్తి దళము" ను పేరనొక వాలంటీయర్ల (స్వచ్ఛంద సేవకుల) దళము, ప్లేగు, ఇన్ఫ్లుయంజా, కలరా వగైరా ఆపదలలోను, మరియు జాతి గౌరవోన్నతి కొరకు గావింపబడు ప్రతియుద్యమములోను పాలొని పాటుబడు చున్నది. ఈదళము శ్రీనైజాం ప్రభువుగారి వలనను శ్రీ మహారాజ సర్ కిషన్ ప్రసాదు గారి వలనను మరియు జాతీయ సంఘములవారితోడను యోగ్యతా పత్రములను సువర్ణ రజత పతకములను నొంది సన్మానింప బడినది.

ధార్మిక ప్రచారము

కూలివాని జేసికొను వారి కనకాలముగ ప్రాతః ౯ గంటలనుండి, ప్రాచీన పద్ధతి ననుసరించి, మార్గభల భజన మూలకముగా భక్తి, పవిత్రతలను బోధించుటకును ప్రజాను మోహనమును బడసి సాంఘిక దురాచారములను సంస్కరించుటకును, సంస్కరణముల నాచరణలో పెట్టుటకు సంసిద్ధులైనవారికి ఆదిహిందూ గ్రామాములలో ధార్మిక ప్రచారము సమితి మూలమున గావించ బడుచున్నది.

కులపంచాయతి న్యాయతీర్పులు

ప్రాచీనపద్ధతుల ననుసరించి ప్రతి గ్రామములో ప్రధానుడు, కులనాయకుడు, సహాయవాడి అను ముగ్గురు అధికారులు ఆయుండగును కులపెద్దలును గ్రామవాసుల యేర్పాటులపై సభ కమిటిగ నిర్ణయించబడును. వీరు గ్రామములోని శుభా శుభకార్యములును, పరస్పర సామరస్య తగవులను, జాతిపయుక్తముగా పరిష్కరించెదరు.

సదరు మహాసభ

ఈ సభలో ప్రతి గ్రామ నాయకులచే ఎన్నుకొనబడిన ప్రధానులు ప్రతి అమావాస్య పౌర్ణమినాడు సమావేశమై గ్రామాములలో పరిష్కరింప బడజాలని తగవుల పునర్విచారణ గావింతురు. మరియు సంఘ సంస్కరణ సమస్యలపై దీర్ఘముగా చర్చించి తీర్మానములు ప్రకటించిరి. కట్టుబాట్లను ధర్మశాసన రూపముగా ప్రవేశ పెట్టి జాతిపూర్ణాధికారి ఈ సభ తోడ్పడును.

మద్యపాన నిషేధసంఘము

ఈశాఖ ప్రథమనాడు సంవత్సరమున అది దీక్షితులైన కొందరి నవయువకుల ప్రోత్సాహముచే స్థాపింప బడినది. శుభాశుభకార్యములలో త్రాగుడు మాన్పించుటకు గట్టి ప్రయత్నములను జేయుటయు, దీనలను వృథాఖర్చులనుండి తప్పించుటయు గాంత యుక్తముగ కృషిజేయుటయు ఈశాఖోద్దేశములు.

సేవాసమితి భవన నిర్మాణము

నిజాము రాష్ట్రములోని ఆదిహిందూ సోదరుల మేలుకొరకు యున్న వివిధముల అభివృద్ధికరములగు యుద్దేశ్యములను సాధించుటకు వలయు నేర్పాట్లకొరకు ఒక కేంద్రస్థానము అత్యావసరము. కావున భవన నిర్మాణమునకు ౩౦ వేల రూప్యముల మదింపు చేయ బడినది. ఇదివరకు ఖర్చుపడినది ఇంచుమించు పదివేలు. భవన నిర్మాణ కార్యము సాగుచున్నది. కావున దాన కర్ణులగు దాతలు దానములను నెల చందాలను అనుగ్రహించి సీనదము సహాయముగా ప్రార్థించుచున్నాము.

మూలధనము

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి యొక్క యుద్దేశములు పూర్తి జేయుటకు శాశ్వతముగా నొక నిధి అవసరమై యున్నది. అందుకుగాను ఇరువదివేల రూప్యములు మూలనిధిగా నిశ్చయించ బడినది. ఈ ధనము వలన రాబడు వడ్డీ పైకమువలన సమితి కార్యములందు నిర్దేశ్య బడును. అందుకుగాను ఇదివరకు ఒక దాత వలన ఆయిదువేల రూప్యములు దానము గావింపబడి యాయొక ట్రస్టీల నియమించి నిధిలో చేర్చబడినది.

ధర్మవీర వామన రామచంద్ర నాయకుగారు (అధ్యక్షులు)

జస్టిస్ కేశవ రావుగారు	ఉపాధ్యక్షులు
పండిత్. మా. హనుమంత రావుగారు	,,
అనుగుండ. లక్ష్మయ్య సాహుకారు	కోశాధ్యక్షులు
కంఠము. రాజలింగం గారు	సహాకార్యదర్శి

మా. వెం. భాగ్యరెడ్డి వర్మ గారు కార్యదర్శి.

కౌను కుబాలియ్యాతులు

౧

మావద్ద మూలచిన విజయనగర గ్రంథముల ... కొన్ని కుబాలియ్యాతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి. మాకు ప్రతులకు రు. ౧. మాదిరి ప్రతులకు ... ఉచిత పంపబడును.

గోలకొండ ప్రెస్,
హైద్రాబాదు.

సంఛేన

లోకెగారి లక్ష్మణశర్మగారు

ఈగ్రామము ప్రతాపరుద్ర చక్రవర్తి కాలము నుండియు బ్రాహ్మణునికి పట్టైయున్నది. సుమారు ౧౨౦౦ బ్రాహ్మణ గృహములు గలవు. ఇతర జాతులవి ౫౦౦ వరకు మాత్రమే. మొత్తము జనసంఖ్య ౨౦౦౦ పైననున్నది. దానిలో మూడు వంతులు బ్రాహ్మణులే.

నీటివసతులు

ఈగ్రామపు ఉత్తరమున సుమారు నొకమైలు దూరమున గోదావరి ప్రవహించుచున్నది. దక్షిణమున కల్లోలవాహిని యను చిన్న నదియొకటి సంవత్సరమున కొని మిది మాసములు పారుచుండును. గ్రామపుచుట్టును అనేక చెరువులుగలవు.

కల్లోలవాహిని ప్రతిసంవత్సరము గ్రామపు పైపున కొద్దిగ గోడను దానికొనుకొని యున్నది. గత వత్సరము వాన కాలమున దాని ప్రవాహము వలన సుమారు పది గృహములు కూలిపోయెను. దానికొరకట్ట కట్టుటకై రెండు మూడు పర్యాయములు ప్రజలు సంఘటించిన తరువాత, మిగ [illegible] ప్రభుత్వమునకు [illegible] సర్కారు వారి ప్రకారము కొన్ని వందల రూప్యములు [illegible] కాని యింతవరకు [illegible] కాలేదు; [illegible] [illegible] [illegible] ప్రవాహము వలన [illegible] కల్లోని దేవునికే తెలియును. సర్కారు వారు దీని విషయమై శ్రద్ధ వైకొందురు గాక.

ప్రకృతిసౌందర్యములు

సంవత్సరమునందు [illegible] [illegible] [illegible] సంతోషమే గాని దానివలన [illegible] [illegible] లేదు. ఈ గ్రామము [illegible] ప్రతి దినము సుమారు [illegible] మంది ప్రయాణీకులు, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జనములు [illegible], [illegible] [illegible] [illegible] [illegible] ప్రయాణము చేయుచున్నారు. [illegible] [illegible] [illegible] [illegible]. ఈ మాటను చాల చిన్నదైనందున నా శక్తికి మాత్రమే [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సర్కారు వారు తొందరగ చేయుదురు గాక.

పాఠశాల

ఇక్కడి పాఠశాల యందు ఇంగ్లీషు మిడిల్ వరకు విద్యగఱుపబడుచున్నది. కాని ఇంగ్లీషు తెలుగుల తృప్తికరముగాలేదు.

ఎంప్రెండలో ఏ ఏలు [illegible] [illegible] [illegible] [illegible], ఈ యూరికి పంపుటకు మాత్రము మన గవర్నమెంటు వారికి కనికరము [illegible] [illegible] [illegible] [illegible] ఏ ఏ. గూడ దొరకకపోవుట విచారకరము.

బాలికాపాఠశాల

ఈ యూరిలో తెలుగు బాలికా పాఠశాల యొకటి గవర్నమెంటు వారిచే స్థాపితమై తొమ్మిది సంవత్సరములు గడచినను, ఇంతవఱకెవరును పరీక్షలో గూడ నుత్తీర్ణులుగా జాలకున్నారు. విద్య గఱపు పద్ధతి బాగుగా లేదు. స్త్రీల కావశ్యకములగు విషయములేవియు నేర్పబడుటలేవు. బాలికలు సుమారు ముప్పది మంది గలరు. ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ వహింపవలెను.

శ్రీ ఉస్మానియా తెలుగు గ్రంథాలయము

ఇక్కడనే పేరుగల గ్రంథాలయమొకటి మూడు సంవత్సరముల క్రింద స్థాపింపబడినది. ప్రస్తుతమిచటికి గోలకొండ, తెలుగు, భారతి, సుజాత, దేశబంధు, ఆంధ్ర వైశ్య సమ్మేళన, మహారాష్ట్ర పత్రికలు మాత్రము వచ్చుచున్నవి. సుమారు ౪౫౦ గ్రంథములు గలవు. నిలయమునకు దగిన భవనము గూడ గలదు. ఇక్కడ చాల మంది విద్యాగంధ శూన్యులు. ఇప్పుడిప్పుడే కొందఱు విద్యావంతులగుచున్నారు. వారిలో బ్ర. శ్రీ. కృష్ణయ్య అవధానిగారు (కార్యదర్శి) ను, వారి సోదరుడు వెంకట రాజన్న అవధానియు, మ॥ రా॥ మాధవరావు రాజేశ్వరరావు గారును, మ॥ రా॥ సూర్యారెడ్డి గారును, మ॥ రా॥ [illegible] రావు వకీలు గారును, ఇంకను మఱికొందఱు తప్ప గ్రంథాలయము విషయమున నితరులు శ్రద్ధవైకొను నట్లు [illegible] [illegible]; [illegible] [illegible]; [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఇప్పటికి [illegible] [illegible] గూడ [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] నిలువ యున్నవి. ఇల్లుబాడిగ [illegible] [illegible] [illegible] [illegible]. ఇప్పటికున్న దానికన్న నెక్కువ [illegible] దేజా [illegible].

ఈ గ్రంథాలయ భవన నిర్మాణ విషయమై మన్త్రి పురస్కృతులును, ఆంధ్ర విశ్వవిద్యాలయము [illegible] [illegible] [illegible] గ్రంథ [illegible] ప్రస్తుతము కామఱెడ్డి (నాగపూరు) నివాసులగు బ్ర. శ్రీ. రాఘవేంద్ర [illegible] [illegible] [illegible] [illegible] ప్రార్థనా పత్రికను పంపుకొనుచుని తెలియుచున్నది. శ్రీయుతులగు గల స్వదేశ, భాషాభిమానములు [illegible] [illegible] కార్యమొక [illegible] నిదగాక. పరమేశ్వరుడీ గ్రంథాలయమును త్వరలో గృహ ప్రవేశము జేయింపుగాక!

వైద్యశాల

ఇక్కడ గవర్నమెంటు వారి వైద్యశాల యొకటిగలదు. కాని యిది యిక్కడి బ్రాహ్మణుల కంతగా యుపయోగ పడునట్లు తోచదు. ఒక ఆయుర్వేద వైద్యశాల లోకల్బోర్డు వారి సహాయమున స్థాపింపబడినచో యిక్కడి వారికెంతయు లాభకరముగా నుండును.

దేవాలయములు

ఈగ్రామము తొమ్మిది ప్రాణలింగముల నడుమ స్థాపింపబడినది. నట్టనడుమ [illegible] శివాలయములు [illegible] ఒక విష్ణ్వాలయమును గలవు. కాని శివాలయములకు శిథిలావస్థయందున్నవి. గవర్నమెంటు వారి [illegible] [illegible] [illegible] [illegible] జీర్ణావస్థయందున్నవి.

సహకార సంఘము

ఈ గ్రామపు అంజుమన్ [illegible] [illegible] మ॥ రా॥ సూర్యారెడ్డి వకీలుగారు కార్యదర్శిగ బనిచేయుచున్నారు.

శిలాశాసనములు తాళపత్ర గ్రంథములు

ఇదిచాల పురాతనమైన గ్రామము. అక్కడక్కడ దేవాలయములలో కొన్ని శిలాశాసనములు గలవు. అవి దీపములు పెట్టుటకు దప్ప మరెందునుపయోగపడుట లేవు. వాని మూలమున నీకట్టలోనున్న ఏ పురచారిత్ర మేమైన బయట పడునేమో [illegible] నాశకలదు. ఒక శాసనము మాత్రము కల్లోలవాహిని ప్రవాహముచేతను, ఎండ వానల చేతను, యక్షరములు సరిగా తెలియుటలేవు. ఇచ్చట తాళపత్ర గ్రంథములెన్నియో గలవు. అవి చదువు పుస్తకముల, కోశాగారములు మాత్రమేయగుచున్నవి. పలుక బడిగల వారెవరైన వడిగిన యీయవలె వని కోరకగలవు.

చందాదారులకు సూచన

ఇంతవరకెన్ని నోటీసుల ప్రకటింపబడినను కొందఱు వి. పీలను తిరుగగొట్టుచున్నారు. ఇందువలన మాకనవసర వ్యయము భరింపవలసి వచ్చుచున్నది. తమకు పత్రిక అవసరము లేనిచో ముందే ఒక కార్డు వ్రాసిన చాలమేలు చేసిన వారగుదురు. కనుక భాషాభిమానులగు చందాదారులు గమనింప ప్రార్థితులు.

గో. వ్య.

జేమ్సు నెల్సన్ అండు కో

ఈ కంపెని వారిచే పంపబడిన దిగువ వస్తువులు కృతజ్ఞతతో నందుకొంటిమి.

(౧) రతివిలాసతైల నూనె:—ఇది యొక గుమాసన గల తలనూనె. దీనిని నిరంతరము నుపయోగించిన వెంట్రుకలు తెల్లబడకుండ కాపాడునదియు, వెండ్రుకలు రాలకుండునదియు, నల్లదనము కలిగించునదియు ఆనందము కలుగునదియు, తెలుపబడినది. వెల కల్గాకు, ౧—౦—౦.

(౨) దంతధావన చూర్ణము:—ఈ పొడి నుపయోగముగ నున్నది. దంతములు శుభ్రపడుటయేగాక దంతములకు వచ్చు సర్వరోగములను నివారణ చేయును. పండ్లు గట్టిగ నుండును. వెల తెలుపబడలేదు.

ఈ కంపెనివారు ఎన్నియో రకముల తలనూనెలు, గంధము, అత్తరులు తయారుచేయుచురు. సుగంధ గలవియునటువంటి దేశీయముల ఆమోదము బడయుచున్నవి. ఒక సారి తెప్పించుకొనిన మీకే తెలియునని వలయు వారు

జేమ్సు నెల్సన్ అండు కో, [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] వలయును

వార్తలు

మాలవ్యగారు.

మైసూరునకు నాల్గ ౧౦ తేది నాడు పండిత మాలవ్యాగారు చేరిరి. అచట రాజాగారిఅతిథిగానుండి బెంగుళూరుకు వెడలి మహాత్ముని దర్శింతురు.

మైసూరు మహారాజాగారి జన్మదినోత్సవము

మైసూరు మహారాజాగారి జన్మదినోత్సవము ౧౧౧ తేదీనాడు జరిగినది ఆ నాడుదయమున గొప్ప దర్బారుజరిగెను. రాజాగారికి నజర్లు సమర్పింపబడెను. మహా దర్బారుతో యీ యుత్సవము పూర్తియగును.

పశ్చిమ గోదావరీ మహాసభ

ఈసభయొక్క ౧౭వ సమావేశము బి. జి. హార్నిమన్ గారి యాజమాన్యమున అమలాపురము నందు జరిగినది. జాతీయ పతాకోత్సవము మజుందారు గారు జరిపిరి. అధ్యక్షులు దేశమంతటను బొంబాయి కార్య నిర్వాహక సంఘముయొక్క తీర్మానముపై చర్చించు చున్నారనియు, భారత దేశము తనదత్తత మాత్ప దేశము కాదనియు, ప్రజలు కాంగ్రెసు నకు లోబడి యుండవలెననియు, ఆంధ్రులందఱును ఐకమత్యముతోనుండి స్వాతంత్ర్య సంరంభము నడుప వలయుననియు, ఆసహాయోద్యమము ప్రస్థితి యుం గన్న దినములగు ౧౯౨౧ సంవత్సరమును జ్ఞప్తికి తెచ్చుకొన వలయుననియు వాక్రుచ్చిరి. నాగపుర సత్యాగ్రహమునకు సహాయ పడుటకును, నిర్మాణ కార్యక్రమము గూర్చియు, స్వరాజ్యమనుపదమున కర్థము సంపూర్ణ స్వాతంత్ర్యమను తీర్మానములు సభవారిచే ఆమోదింప బడినవి.

ఫార్వర్డు పత్రికాని షేధము

కలకత్తానుండి ప్రకటింపబడు ఆంగ్లవైనిక పత్రికయగు ఫార్వర్డును బర్మా ప్రభుత్వమువారు తమ రాష్ట్రమునకు రాకుండ నిషేధించి యున్నారు.

మున్నది సంవత్సరములకు శిక్ష

కినోలాసెటీ అనుఇటలీ దేశీయుడు కొలదిమాసము లక్రిందటనిరకుశ ప్రభువగు సిగ్నర్ ముస్సోలినీపై బాంబు వేసియుండెను. ఆ నేరముక్రిందాతడు విచారింపబడి ముప్పది సంవత్సరముల కారాగార శిక్షకు పాత్రుడయ్యెను. ఒకని జీవితము పూర్తినొందించుటకే దీర్ఘశిక్ష సరిపోవునుకదా!

రష్యనుల శిరచ్ఛేదము

కొందఱు రష్యనులు బ్రిటిషు డిప్లొమాటిక్ సంఘ పక్షమున గూఢచారులగనుండి నందున సోవియట్ ప్రభుత్వము వారు శిరచ్ఛేదము జేసిరి.

ఈజిప్టు పరిస్థితులు

సర్వాతో సాహసా ప్రభుత్వ బ్రిటిష్‌వారి లేఖకు జవాబు్యుపంపియున్నారు. ఇప్పటికి ఈజిప్టు ప్రభుత్వ ప్రత్యుత్తరమును అంగీకరించలేదు. ఇందువలన విషమావస్థలో నున్నదని తెలియుచున్నది.

దక్షిణాఫ్రికా

రొడీషియా సంస్థ తెల్లవారికి ఇచ్చు అధికారము సంపూర్ణముగ పురపాలక సంఘమున కిచ్చుటచే భారతీయులకు చాల ఇబ్బంది యేర్పడగలదు. పరిసరముల యందున్న ఆస్తి విలువ తగ్గునని తోచినచో సంఘమువారు తెల్లవారికి యివ్వకుండ వచ్చును. కనుక భారత వర్తకులకు నష్టము కలుగునని కేపు టౌనునుండి ఆండ్రూసు గారు తంతినంపిరి.

పట్టుకోహాలి సత్యాగ్రహము

సంఘర్షణ మధికముగ నుండుటచే రాత్రి తొమ్మిది గంటలయిన పిదప ఎవ్వరు ఇండ్లు వెలుపలికి రాకూడదని మేజిస్ట్రీటు గారు త్తరవు జేసిరి.

సత్యాగ్రహము

స్వామి సత్యదేవుగారు నాగపూరు సత్యాగ్రహము గూర్చి ఇట్లు అభిప్రాయమిచ్చిరి.

ఒక బెంగాలు నిర్బంధితుల విడుదల గూర్చి ఆయుధ శాసనము నుల్లంఘించుచు సత్యాగ్రహము సలిపిన రోజుల ఆది అఖిల భారత సమస్యకాజాలదు. ఇట్టు కావలయుననిన నిరోధ శాసనములన్నింటిని ఉల్లంఘించుచు కాంగ్రెసు వారే సత్యాగ్రహోద్యమమును బయలుదేర దీయవలెను.

మధుర

ఇచట సత్యాగ్రహ సన్నాహములు జరుగుచున్నవి. ప్రతి రోజు భజనతో యూరేగించుటయు, బహిరంగ సభలయందుపన్యసించుటయు జరుగుచున్నది.

మజుందారుగారి యుపన్యాసము

రహస్య విప్లవ సంఘములవలన దేశమునకు లాభములేదు. ప్రభుత్వము వారు వీనిని అణచివేయుదురు. ఇది నా ౧౪ వత్సరముల అనుభవము. విప్లవకారులు ఇట్టి సంఘముల ద్వారా బ్రిటిషు పరిపాలనమంతమొందించుటకై ఎన్నియో కష్టములు సహించిరి. కాని ప్రభుత్వము వీనిని తలయెత్తకుండ జేసెను. కనుక ప్రజలందఱు కలసి పని చేయుటకు కార్యదక్ష్య రహితముగు ఉద్యమమవసరము. ప్రస్తుతము కాంగ్రెసును ఆవరించిన మాంద్యమును తొలగించుటకు యువకులు పూనుకొనవలయును

వాస్వాని పండితుని యుద్బోధ

టి. యల్. వాస్వాని పండితుడు. సింధు విద్యార్థుల సభలో నిట్లుపన్యసించెను:—

"శిక్షాపూరు వారలగు మీకు సంగీతమందును, వాయిద్యమందును, చాల ప్రేమగలదు. మీహృదయములందుదాగియున్న సంగీతమునకు స్వేచ్ఛకలిగిన మీకు వృద్ధి కలుగును."

పూర్వ కాలమందు యుచ్ఛ దశయందున్న హిందూదేశము యొక్క స్వరూపము నాశ్వాయము ద నాటియున్నది. మీరందరు మీయంతట యోజనములందు అట్టి రూపమును పునర్జీవింప జేయుడు.

ఈ సభల వలన నేను లాభమనియు ఎందరో సామ్యవ్యయమగుననియు, కాల వ్యయమగుననియు, స్నేహితులు అనిరి. నాకు పలువిధముల నమ్మకము గలదు. మీరందరు యేకముగా కూడుటయందు నొక గొప్ప విలువగలదు. నవ యువకుల ఐక్యము భారత భూమికి చాల సహాయము చేయును. ప్రాచీన వేద మంత్రములు నిట్లుద్ఘోషించుచున్నవి, "మేల్కొనుడు నలుదిశల్ వ్యాపింపుడు", నేనుకూడ మీకిదియే సందేశ మిచ్చుచున్నాను. "మేల్కొనుడు! నలుదిశల పరికింపుడు." విద్యార్థులారా! నలుదిశల చూడుడు, సింధు దేశముపై నంధకార మావరించి యున్నది. పరస్పర కలహములు యిచ్చట కూడ నున్నవి.

కాని రాత్రియందుగూడ చుక్కలు గలవు. విద్యార్థుల యొక్కయు యువకుల యొక్కయు, ప్రతి సభయు నొకొక్క నక్షత్రమని నే నమ్ముచున్నాను.

మధ్య కాలమందు ఐరోపాదేశ మంధకార బంధురమై యుండెను. అట్టి సమయమున విద్యార్థులు బైలుదేర దేశ మంతటను సంచారము చేసిరి. వారు మానవత్వమును వ్యాపింప జేసిరి. దైవము సింధు వాసులకుకూడ సత్వవ్యక్తిత్వమును ప్రసాదించు గాక!

ప్రాచీన హిందూ దేశము ఆశ్రమముల వలన బలము గడించి యుండెను. దీనిగొప్ప తనమును, గురుకులములపై నాధారపడియున్నది. గొప్ప విశ్వవిద్యాలయములు స్థాపింపబడెను ముఖ్యముగ తక్షశిల కాశీ, నలందాలలో పదివేల విద్యార్థులు శిక్షితులైరి. పురాతన కళాశాలలందు వేరువేరు ప్రాంతములనుండి వచ్చి విద్యనభ్యసించు చుండిరి. నుఖలయుదేతీ భారత భూమి మీరుండి బాగుపడును. కాని రెండు నిబంధనలు కలవు. ఈ రెంటికిని ఆశ్రమములలో గొప్ప ప్రాముఖ్యత నిచ్చియుండిరి.

ఒకటి బ్రహ్మచర్యము. రెండవది, జితేంద్రియత్వము ఇవి ముఖ్యాంశములు వినిలో సామాన్యత్వము గలదు. ఇవి ముఖ్యముగ సింధుదేశవిద్యార్థుల కావరణీయములు మీరి నవలంబించినచో యీ సభ విజయ మొందినదను కొనుచున్నాను.

దేశాభ్యుదయానికి మాతృపూజ అవసరము. పూర్వము ఆశ్రమములలో స్వభాష, స్వదేశ ప్రేమయే నేర్పుచుండెడివారు. జాతీయతయే అదర్శముకన్న గొప్పది. సమానత్వమే భారతీ విజ్ఞానమును. సత్యవిద్యయును, నెప్పుడున్నది మానవత్వము లేనట్టి జాతీయత యుండదు. కనుక యువజనులారా! మాతృదేశమును నారాధింపుడు.

సింధుదేశము కవిపుంగవుడగు షా అబ్దుల్ లతీఫును కనినది. అతని మృదుమధురగాన సాంఘిక ద్వేషముచే చెవికందక జూచును. ఇది ప్రపంచమున కంతయు కవిశ్రేష్ఠుడు. ఇతడు రచించిన గేయములు పద్యములందొక మాతృదేశము యొక్క యుద్ధము పంచి యుంచెను, కనుక సోదరులారా! మీరు మాతృదేశము మరచిరి. మీరు ఫెంచినవి పక్షుల గొంతు నా మాతృదేశ జీవిత విధానము పరిచేయుడు. మీరు భారతదేశా సర్వమునకే మరలి పోయిరి. నలుదిశల ఎలుకరమును. వారెవరైనను ద్వేషముచే నిండియున్నది. దేవత సంఘములు, జాతుల విభాగింప బడియున్నవి కనుక నేను జాతీయ అవసరముల పతాకమును ఈ సంఘ ద్వేషములును, జాతి వైరములనుండి, ఉచ్ఛస్థితికి ఎత్తవలయునని నమ్ముకొనుచున్నాను. ప్రాచీన దివ్యసములను, భారత దేశమును, ప్రేమించుడు. అప్పుడే సంఘద్వేషముల కౌషధము కనుగొనుడు.

(ఫార్వర్డు)

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౩
శనివారము

ఉత్పత్తి: విభజనము

౧

ఇంతవఱకు భూపరిపాలనము, రక్షణము అను రెండు భాగముల విమర్శించియుంటిమి. ఇపుడు ఉత్పత్తి, విభజనము గూర్చి తెలిసికొనుట యావశ్యకము.

వ్యవసాయము నివేదికా కాలమున మిర్జా ముజహర్ హుసేన్ సా। ఎం. ఎ. బి. యస్. సి. అధ్యక్షులుగనుండిరి. వ్యవసాయ ఫారము లైదుండెను. పర్భణి యందు ప్రత్తి మొదలగు పంటల కొఱకును, ఆలేరు నందు చౌడు భూముల సేద్యము చక్కగా జేయుటకును, పట్టుకొఱకును, సంగారెడ్డి యందు చెఱకుపంట కొఱకును, కామారెడ్డి యందు తోటపనులు, చిల్లర పంటలు, కోళ్లు గొఱ్ఱెలు సాకుట మొదలగువాని కొఱకును, మహబూబు నగరము నందు కంబోడియా ప్రత్తి, వేరుశెనగ, ఆముదాలు మొదలగు తెలంగాణాపంటల కొఱకును, స్థాపింప బడినవి. ఈ శాఖా పనులు హెచ్చించుటకై ప్రభుత్వము వారిచే రు॥ ౨౭౯౯౧లు మంజూరు చేసిరి. ఇందులో రు॥ ౯౭౧౦౦ ఖర్చుగలదు. ఈ శాఖవారు 'గాఫ్రసాని' అను ప్రత్తి వ్యాపకమునకై కృషిసలిపిరి. పంద్రాయిం వేలెన్నకర ఫండీల ప్రత్తి 'తక్వీ' పద్ధతిపైని రైతులకు సేద్యము చేయుటకై యివ్వబడినది. చౌడు భూములు బాగుచేయుట, పట్టుపని, చెరుకుతోట, వేరుశెనగ, ఆముదాలు మొదలగు పంటల పరిశోధన చేయబడినది. ఆలేరునందు చౌడుభూమి బాగుపడి ఇపుడు అన్ని విధముల పంటలు వేయుటకు కూడ తగినదిగా మారినది. ఈ శాఖావ్యయము రు ౧౭౦౧౬లు.

కాలస్థితి నివేదికాసంవత్సరమున ౨౯. ౪౫ అంగుళముల వర్షము కురిసినది. పునాస, వరిపంట బాలస్యముగ సేద్యమయినవి. మాగి పంటలకు కాలము అనుకూలముగనే యుండెను. పంటలు బాగుగనే ఫలించినవి.

సహకార సంఘములు మౌల్వీ మహమ్మదు అబ్దుల్ బాసిత్ ఖాన్ సా॥ ఈ శాఖాధ్యక్షులు. మొత్తము సంఘముల సంఖ్య ౧౭౬౬. సభ్యులు ౪౬౮౦౩ గురు. వీనిలో కేంద్రబ్యాంకులు ౧౯, వ్యవసాయ సంఘములు ౧౪౯౦, ఇతర సంఘములు ౨౫౭. వీని చలామణీ మూలధనము రు॥ ౧౨౪౭౯౬౬ లు. దీనిలో సంఘముల స్వంతధనము ౪౨౬౭౩౪౫ గలదు. ఋణముల క్రియబడిన మొత్తము రు॥ ౫౨౭౪౫౧౪ లు. ఈ శాఖావ్యయము రు॥ ౨౨౧౯౫౭ లు

కర్మాగారములు నూలుతీయు, నేతనేయు యంత్రశాలల సంఖ్య ౪, ప్రత్తి కర్మాగారములు ౨౬౫ ను, ఇతరములు ౨౩౭ ను యుండెను. వీని వలన వచ్చిన ఆదాయము రు॥ ౧౨౦౨౫లును, రు॥ ౨౦౨ కల్దారులును.

వ్యాపారము మొత్తముపైన ౩౭౪౯. ౯౨ లక్షల రూపాయల వ్యాపారము జరిగినది. దిగుమతుల వలన లాభము వచ్చినది.

పరిశ్రమలు నవాబు నమద్ యారుజంగు బహాదురు ఈశాఖకు కార్యదర్శులు. 'రస్సా' అను గడ్డినుండి నూనె తీయుటయు, శాగరమట్ట నారతీసి వస్త్రముల కుపయోగపడునట్లు చేయుటయు, మెంతినూనె తీయుటయు, పరిశోధింప బడినవి. ఇప్పపూవు భూములకు వాడుటయు, 'పాల్మరోసా' నూనె నీటియందుండు క్రిములను జంపుటకును, వేపు ఫలవృక్షములకు పురుగు తగులకుండ చేయుటకును శాఖవారు శోధించిరి. కామారెడ్డి కర్మాగారము పనిముగిసినది. ఎనిమిది వస్త్రాలయములుండెను. ఇందు ౬ నకే నేతపనిచేయుచుండిరి. చిన్న చిన్న పరిశ్రమాలయముల కొఱకు రు॥ ౧౪౫౦౦ అప్పుగా నివ్వబడినవి. షాహాబాదు సిమెంటు కంపెనీకి పూర్వపు ౧౦ లక్షలుగాక ౨ లక్షల కల్దారు రూపాయలు అప్పుగా నివ్వబడినవి. పురోద్యానవనమునందు వస్తుప్రదర్శనము జరిగినది. రు॥ ౯౧౯౩౭ ఈశాఖావ్యయము.

పబ్లిక్ వర్క్స్ ఇర్రిగేషన్ బ్రాంచికి నవాబు అలీనవాజ్ జంగు బహాదురు చీఫ్ ఇంజినీరుగను, కార్యదర్శిగను నుండిరి. నీటివసతుల కొఱకు రు॥ ౧౯౫౩౭౪౬. వ్యయపరుచ బడినవి. ఈ శాఖవారు అభివృద్ధిశాఖా కార్యములగు గృహనిర్మాణములు, రోడ్లు, జామా నివారణ పనులు, సీవేర్జి. దీనికి ౧౧౫౮ ౩౫౦లు. ఖర్చుహిమాయత్ సాగరు ప్రాజెక్టుయు మహబూబు నహరుకాలువయు, ముగిసినవి. నిజాంసాగరు ప్రాజెక్టు వైరా ప్రాజెక్టు, పాలేరు ప్రాజెక్టు, సింఘభూపాలయం ప్రాజెక్టు, పనులు జరుగుచున్నవి. మొత్తము వ్యయము రు ౧౦౩౭౮౨౧౨. ఇరిగేషన్ గాక ఇతరనిర్మాణ శాఖకు నవాబు కరామత్ జంగుబహాదురు చీఫ్ ఇంజనీరుగను, కార్యదర్శిగను ఉండిరి. ఈశాఖ నిర్మాణములకై వెచ్చించిన మొత్తము రు ౩౪౩౫౯౧౭౫లు. ఈశాఖా ధీనమందున్న రోడ్లు ౨౭౮౭ మైళ్లు. ఈసంవత్సరమునందే ఉస్మానియా జనరలు ఆసుపత్రి భవనము పూర్తియయినది. నగరముయొక్క నీటివసతులకు రు ౨౫౫౩౪౧ లును, వెచ్చింపబడినవి. రు ౯౯౬౦౧ లు శాఖావ్యయము.

రేల్వే బాలా ప్రసాదుగారు కార్యదర్శి. ఆదాయము రు ౧౨౨౯౪౯, వ్యయము రు ౧౫౦,౬౨౦.

రజిలీ మొత్తము ఇనుపదారి ౯౬౭.౬౨ మైళ్లుగలదు. ఇందు ౩౭౮. ౯౧ పెద్దలైను, ౫౮౦. ౭౧ చిన్నలైను. బ్రాడ్‌గేజి వలన రు ౬౪౪౧౪౪౫ కల్దారులును మీటరు గేజి వలన రు ౪౦౧౧౨౧౫ కల్దారులును కర్నూలు లైనువలన రు ౨౧౬౯౪౪ లును, పూర్ణహింగోలీలైనుచే ౧౧౭౧౫౪ లును, ఖాజీపేట బెల్లార్షాలైనుచే రు ౪౦౩౭౩ లును ఆదాయము ప్రభుత్వము వారికిజెందిన మొత్తము రు. ౨౯౫౧౭౨౬ కల్దారులు.

ఖనిజములు ఖుర్షీదుమిర్జాసా. బి. యస్. సి. ఈశాఖాధ్యక్షులు. సింగరేణి, సాస్తి, పాలోని. గనులయందు బొగ్గుగత సంవత్సరము కన్న హెచ్చుతీయబడినది. ప్రభుత్వ హక్కుగాను రు ౯౫౬౧౩ వచ్చినవి. సింగరేణియందు ౧౫ ఉపద్రవములు కలిగినవి. ౧౫ గురు చనిపోయిరి. ఆదిలాబాదు అత్రాఫుబల్దా జిల్లాలపరిశోధనము జరిగినది. వజ్రపు గనులు ౨౬, వీనిఆదాయము రు ౧౯౭౦౩ లు. ఈశాఖావ్యయము రు ౪౭౯౭౮ లు.

తపాల నవాబు సర్దారు నవాజ్ జంగు బహాదురు అధ్యక్షులు. వీరొక మాసమే యుండిరి. మిగతా సెలవుపై నుండెగ

ఉపాధ్యక్షులగు రుస్తుంజీ ఫీనాయిగారు పని చేసిరి. తపాలా ఫీసుల సంఖ్య ౪౩ తగ్గినది. అనగా ఈ సంవత్సరమందు ౭౧౭ యుండెను. రాష్ట్రీ వైశాల్యము, ఒట్టిజూచిన ౧౧౫౬ ౧ చదరపు మైలున కొక తపాలా ఫీసుకలదు. సేవింగ్సు బ్యాంకునందు రు ౨౩౪౯౩౩౪ నిలువయుంచ బడెను. సంవత్సరాంతము వరకు తీసికొనబడిన మొత్తము పోగ రు ౧౬,౭౫౩౩౯ నిలువ యుండెను. ఆదాయము రు ౭౮౯౧౬ లు, వ్యయము ౯౧౩౭౭౪ లు.

టంకశాల ఆర్. యల్. గామ్లిన్‌గారు రెండు నెలలు మింటు మాస్టరుగా నుండిరి. వీరు సెలవు గైకొనినందున పి. బి. చినాయిగారు కార్యము నిర్వహించిరి. వెండి రాగివి నాణెములు సుమారు రెండు రెండు కోట్లును, బంగారువి సుమారు రెనిమిది వేలును, సిద్ధము చేయబడినవి. వ్యయము రు ౯౧౧౯౯౨ లు.

స్టాంపులు స్టాంపు పేపరు ఆదాయము రు ౧౯౪౨౯౬౩ లు. వ్యయము రు ౧౭౫౧౧౭ లు.

పశు చికిత్స శాఖ ఆసుపత్రుల సంఖ్య హెచ్చినది. మొత్తము ౭౦ చికిత్సాశాలలు గలవు. ౭౦౧౫౬౨౫ పశువులు చికిత్స చేయబడినవి. వ్యాధులచే చనిపోయినవి ౧౭౯౩౩. శాఖావ్యయము రు. ౨౭౦౩౩౬ లు.

వ్యాఖ్యలు

విచిత్రవాదము

భారత దేశమున ప్రసిద్ధ ముసల్మాను నాయకులు హిందూ మహమ్మదీయ మైత్రికై ప్రచారము సలుపుచుండ, పవిత్రమగు బక్రీదు సందర్భమున లండను నగరమునందు సర్దార్ ఇక్బాల్ అలీషా సా॥ ద్వేషభావములు పురికొల్పుట కొఱకేనేమో ఇస్లాం దేశములకును బ్రిటిషువారికిని గల సంబంధమును, భారత ముసల్మానుల రాజభక్తియును వారుగ్గడించిరి. వీరు రాజ్యాంగమునందు [illegible] చేయబడవలెననియు. అట్లులైన హిందూ రాజ్యమునకు దారి చూపుననియు, హిందువులు ముసల్మానులు స్వరాజ్యముకొఱకు ఇంగ్లండు పైకి ఏకమగుట తప్పనియు, ముసల్మాను ముఖ్యనాయకులకు బ్రిటిషు పరిపాలనము తొలగించుట కిష్టము లేదనియు, బ్రిటిష్ ఇస్లాము మైత్రియే శాంతి కలిగించుననియు నుడివిరి. అధ్యక్షులగు ఓడ్వాయరు గారు ఉపన్యాసకుల భావములు హృదయపూర్వకముగ నామోదించిరని రూటరువార్త వలన దెలియుచున్నది. ఈరీతి తెల్ల దొరల అభిప్రాయములకు తాళము వేయు మతము జన్మహక్కుల విడనాడుకొనుచున్న భారతీయులు కొందఱుగలరు. వారిమూలముననే దేశము పరదేశీయుల హస్తగతమైయున్నది కదా!

* * * * *

బి. జి. హార్నిమెన్ గారు

వీరు ఇండియన్ నేషనల్ హెరాల్డు పత్రికా సంపాదకులుగనుండి భారతదేశ స్వాతంత్ర్యమునకై నిరంతరము పాటుబడుచున్నారు. గోదావరి మండల కాంగ్రెసు సభయందు వీరు చెప్పిన విషయములు గమనింపదగినవి. ముఖ్యముగ ఆంగ్లో ఇండియనులు "భారతదేశము నా మాతృదేశము" అను విషయము గమనింప వలయును. ఆంగ్లో ఇండియనులు భారత దేశమున నివసించుచు ఇంగ్లండునే మాతృదేశముగ భావించుచున్నారు. వీరు హిందూస్థానమును తమ మాతృదేశముగ దలంచి తోడిజాతులవారితో స్వాతంత్ర్యోద్యమము నందు పాటుపడుట శ్రేయస్కరము. హార్నిమెన్‌గారు ౧౯౨౧ సంవత్సరము జ్ఞప్తికి దెచ్చుకొనవలయునని ప్రబోధించిరి. వీరి భావములు ప్రజలయందున్న యుత్సాహమునకు తగియున్నవి. బూటకపు కౌన్సిళ్లవలన లాభము లేదనియు, రిస్పాన్సివ్ కోఆపరేషన్ పదమున కర్థము లేదనియు, వాక్రుచ్చిరి ఇట్టి స్వేచ్ఛాప్రియులను దేశభక్తులను, [illegible] జాతీయమహాసభాధ్యక్షులుగ నెన్నుకొనినచో స్వరాజ్య సంగ్రామము సత్యమార్గమునైన నడచుననుటలో సందియము లేదు. అట్టి రాష్ట్రీయుల [illegible] యెన్నుకొందురుగాక!

దేశబంధు దాసు

జూన్ నెల ౧౬ వ తేది భారతీయులకు పవిత్ర దివసము. రెండు వత్సరముల క్రిత మీనాడు వంగదేశ నాయక శిఖామణియును, భారతదేశ స్వాతంత్ర్యోద్యమ నాయకుడును, అగు చిత్తరంజన దాసు కీర్తి కాయుడయ్యెను. దాసుగారి ఘనత తమ జీవితమును దేశమున కర్పించుట యందు గలదు. వీరు మహాత్మునికి కుడిభుజముగ నుండిరి. స్వరాజ్య పక్షమును స్థాపించి వంగరాష్ట్రీ ప్రభుత్వమునకు చిక్కులు గల్పించిరి. వీరు మాతృదేశారాధన యందే తమ ప్రాణము బాసిరి. ఇట్టి నాయకశిఖామణిని గోల్పోవుటచేతనే నేడు వంగరాష్ట్రమే గాక భారతదేశమంతయును వాదవివాదములలో మునిగియున్నది. దాసుగారి యందుగల ధీశక్తి పట్టుదల నిరుపమానము. తనసర్వస్వమును వంగమాత పాదపద్మముల కర్పించెను. నాయకులు తామవలంబించుచున్న పెడమార్గములకు స్వస్తి జెప్పి దాసుగారివలె నడచెదరుగాక!

* * * * *

టైమ్సు పత్రిక పొరపాటు

గత శుక్రవారం నాడిచట హిందువులకును మహమ్మదీయులకును కలహము జరిగెనని ప్రకటింప బడిన వార్త నిరాధార మని తెలియుచున్నది. అచట మసీదు లేకుండెనట. ఇపుడు కట్టుటకై దరుఖాస్తు చేయబడినదట. కనుక మసీదుయొక్క కొంతభాగమునకు నష్టము కలిగినదని వ్రాయుట పొరపాటు. ఇంతియకాక ఈడిగ వాండ్రును, ముసల్మానులును తగవులాడి పిమ్మట వారు సంధి జేసికొని యున్నారు. ఇట్టి అల్పవిషయమును గొప్పదిగా జేసి, హిందు మహమ్మదీయ కలహమని టైమ్సు పత్రిక వ్రాయుట చిత్రముగ నున్నది. ప్రజలలో నింతవఱకిట్టి భావము పొడసూపలేదు. ఇట్టివిపరీత వార్తలవలన ముందు మైత్రికి భంగము కలుగునేమో యని భయము గలుగుచున్నది. దేశీయులు కొన్ని రాష్ట్రేతర పత్రికలు ప్రకటించు వార్తలను నమ్మకుందురుగాక!

స్థానిక వృత్తాంతములు

రిజిస్ట్రేషన్ శాఖ

ఉపాధ్యక్షులగు వలీ మహమ్మదు యూసుఫ్ సిద్దీకి సా॥ ఉద్యోగ కాలపరిమితియందొక సంవత్సరము హెచ్చింపబడినది.

ప్రభువుగారి ఫర్మాను

నవాబు సయద్ యార్ జంగ్ బహద్దరు స్థానిక శాఖ కార్యదర్శిగను, మిస్టర్ కాలిన్సుగారు వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శిగను నియమింపబడిరి. లోకల్ ఫండు, ఖనిజముల శాఖలు భూమ్యదాయ, ఆర్థిక శాఖలందును, స్థానిక శాఖనుండి పశుచికిత్స శాఖయు భూమ్యాదాయ శాఖనుండి స్టాటిస్టిక్సు శాఖ వాణిజ్య పరిశ్రమల శాఖయందు చేర్చబడుటకు ఫర్మాను వెలువబడినది.

హిందూ మహమ్మదీయ కలహము

బక్రీదు పండుగనాడు చల్కల్ గూడెము వద్ద హిందువులకును మహమ్మదీయులకును కలహము జరిగినదని తెలియుచున్నది. మసీదు యొద్దనుండి పెండ్లివారు వాద్యములతో పోవుటకు ప్రయత్నించిరట. అప్పుడక్కడ ౫ గురు ముసల్మానులు నమాజు చేయుచుండిరట. మసీదు వెలుపలనున్న నొక ముసల్మాను వాద్యము లాపుట కై చెప్పెనట. దానిపై సుమారు నూర్గురు ఈడిగవాండ్రు మసీదులోనికి చొరబడి దెబ్బలాట ప్రారంభించిరట.

ఇందువలన నమాజు చేయుచున్న ౫ గురు మహమ్మదీయులకు గాయములు తగిలినవట. పోలీసువారికి తెలుపగవారు శ్రద్ధవహించనందున హైద్రాబాదునకు తెలియజేసెను. ఈడిగవాండ్రు పోలీసువారిచే అరెస్టు చేయబడిరని హైమ్నువిస్టాషయెడియా పత్రిక వ్రాయుచున్నది.

సరళాదేవిగారిని సన్మానించుట

గంబునవారము నాడు ఆంధ్ర స్వచ్ఛంద సేవాదళము వారు శ్రీమతి సరళాదేవిగారికి డాక్టరు మల్లన్నగారి గృహమున సన్మానపత్రము సమర్పించిరి. సన్మానపత్ర సంగ్రహము:—

ఆంధ్ర సేవాదళ సభ్యులమగు మేము మీకు హృదయపూర్వకముగ స్వాగతమిచ్చుచున్నాము. ఇట్టి సమయమున మీరు విచ్చేయుటచే మా నూతన ప్రాయములకు నూతనజీవితవిధానము నగపడినది. మీరు బ్రాహ్మణులైయుండియు సంస్కారించినను హిందూ స్థానమునకై వెంటనే స్వైర్యముగ చాటించుట సంస్కారమునకు మహోపకారము చేసిన వారైరి.

మీ జీవితమువలన ఎందరో నేర్చవలసియున్నది మా సోదరీమణులకు భారమునకు డింపవలసిరి. దేశాభివృద్ధికొరకు మీరిన్ని సేవలను చేయవలసియున్నది. ఎంతో కాలము తేజముగా యుండవలసియున్నది. పరమేశ్వరుడు మీకు యుశాతో ఐశ్వర్యములు ప్రసాదించుగాక!

సవరణ

యన్. వి. శర్మగారు నందగిరి వెంకట్రావుగారు కారట. కనుక పాఠకులు గమనించవలయును.

మాధ్యమిక పరీక్షా ఫలితములు

ఇవి గురువారమునాడు ప్రకటింపబడినవట. కాని మాకు నేడు రెండుగంటల సమయము వరకు ప్రకటింపబడక పోయినవని చింతిల్లుచున్నాము.

బక్రీదు పండుగ నజర్లు

నిన్న పురోద్యానవనమునందు ప్రభుత్వవారిచే విందొసగబడినది. ఇందు మహారాజా కృష్ణప్రసాదుగారును, తదితర అధికారులును, నవాబులును, చేరియుండిరి విందు గుడిచిన పిదప శ్రీ నిజాం ప్రభువుగారికి నజర్లు యివ్వబడినవి.

సెలవు

రాజకీయశాఖ కార్యదర్శులగు నవాబు మెహదియారుజంగు బహద్దరుకును, న్యాయరక్షక శాఖల కార్యదర్శులగు నవాబు జాల్ఖదరు జంగు బహద్దరుకును రెండువారముల సెలవంగీకరింపబడినది.

రాష్ట్రీయ వార్తలు

గోదావరీ వాచనాలయము.

చెన్నూరు.

ఈ వాచనాలయము యొక్క తృతీయ వార్షికోత్సవము ప్రభవ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౦ రోజున గ్రంథాలయ భవనమునందు మ. రా. శ్రీ. రాంచంద్రరావు పైకోజిగారి యధ్యక్షతక్రింద సమావేశమైనది. సభకు దాదాపు ఏంబదిమంది గ్రామవాసులు విచ్చేసిరి. అధ్యక్షులవారిని ఎన్నుకొనిన తరువాత యశ్వంత్‌రావు, హన్మంతు అను ఇద్దరు విద్యార్థులు భగవత్ప్రార్థన కడు శ్రావ్యముగ పాడిరి. ప్రార్థనానంతరము కార్యదర్శి తృతీయ వార్షిక వృత్తాంతమును జదివి వినిపించెను. తరువాత ముందు సంవత్సరమునకు ఈ క్రింది విధముగా ఎన్నికలు జరిగినవి.

౧. అధ్యక్షులు: రా. జే. శ్రీ. నారాయణరావు వకీలు.
౨. ఉపాధ్యక్షులు: ,, పాండురంగరావుగారు డాక్టర్
౩. కార్యదర్శి: ,, ఇ. రాజయ్యగారు టీచర్
౪. సహ కార్యదర్శి: ,, రేగళ్ల శ్యామరావుగారు టీచర్
౫. కోశాధిపతి: ఇ. రాజయ్యగారు టీచర్

కార్య నిర్వాహక సంఘము

౧. రా. జే. శ్రీ రాంకిషన్ రావుగారు వకీలు
౨. ,, సీతారామ రావుగారు వకీలు
౩. ,, కాచెగారి విశ్వనాథ రావుగారు వకీలు
౪. ,, రాఘవేంద్ర రావుగారు సిరిస్తెదారు
౫. ,, మా॥ వెంకటరాం రావుగారు పటేల్ దారు
౬. ,, చిట్టా రాధాకృష్ణయ్యగారు ముక్తారుమున్నారు
౭. ,, నాగోజు సమ్మయ్యగారు సాహుకార్
౮. ,, రుద్రశెట్టి వీరన్నగారు

ఎన్నికలు జరిగిన తరువాత ఉపన్యాసములు జరిగెను. తరువాత అధ్యక్షులగు నారాయణరావుగారును అవిశ్రమముగానే బలపరచుచు పత్కారించిరి. కార్యదర్శి సభా సదులకును అధ్యక్షుల వారికిని, కృతజ్ఞతాభివందనము లర్పించి తాంబూలాది సత్కారములు జరిపిన పిదప కరతాళధ్వనులతో సభ ముగిసెను.

ఇట్లు
చిట్టా రాజన్న
కార్యదర్శి

కిలేషాపురము

(స్వకీయ విలేఖరి)

కాలస్థితి

మృగశిరారంభమునుండి ఒకవర్షము మాత్రమే కురసినది. కర్షకులు అనవ్యాహముల తోకకోక నాగలినికట్టి సేద్యమునకై యుంకించుచున్నారు. జొన్నవిత్తనములు చల్లబడుచున్నవి. రెండు దినములనుండి ప్రభాతవేళను నిశయందు మేఘాచ్ఛాదనమగుచున్నది. వర్షములేదు.

చందాదారుల రసజ్ఞత

విజ్ఞాన ప్రచారిణీ గ్రంథమాలనుండి ౨ మాసముల క్రితము శ్రీగోపాల్ కిషన్‌రావు దేశముఖుగారి పేరట వి. పి. వచ్చి (౨౦) రోజులుండి తన తండ్రికడకేగినది. డబ్బుకట్టలేని దాతలగు చందాదారుల రసజ్ఞత ఇట్లున్నది. దానిపై పోస్టువారియందును నిందారోపణ కేసు జరుగుచున్నది. ఇదిమిక్కిలి ఆశ్చర్యదాయకమగువార్త.

నూతన గ్రంథాలయము

గంగాపురము

పరిశోధనార్థమై శేషాద్రి రమణకవులు గ్రంథాలయోద్యమము కొఱకు సి. సూర్యనారాయణ శాస్త్రిగారు ఈ గ్రామమునకు వచ్చి పురవాసుల నందర సమావేశపఱచి రెండుదినములు విద్యావిషయములలో నుపన్యసించి యిటనొక గ్రంథాలయము స్థాపించుట అవసరమని తెలిపిరి. శేషాద్రి రమణకవులు స్వయముగా స్థాపింపబోవు గ్రంథాలయమునకు రూ॥ ౧౦–౦–౦ లు విలువగల గ్రంథము లుచితముగా నొసంగుదు మనిరి. గ్రామప్రముఖులగు అనంతారెడ్డిగారు వైశ్యులు ఇతర విద్యాభిమానులు ఔదార్యముతో చందాలు వేసిరి. రమారమి రు॥ ౫౦–౦–౦ లు చందాలు వేయబడెను. ఇంక గొందరు వేయవలసి యున్నారు. అచిర కాలములో నిచట నొక గ్రంథాలయము స్థాపించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. శేషాద్రి రమణకవుల యొక్కయు శ్రీశాస్త్రిగారి యొక్కయు రాకవలన మా గ్రామము నందొక నూతనోత్సాహము ఉదయించినది. ఈ యుత్సాహముతో భాషావిషయిక మహాకృషి యెక్కుడుగా జరుగగలదు. ఆవకాశము వెంట శాసనములలోని యంశములను బట్టి మా స్థానిక చరిత్రము నెఱిగించిన శేషాద్రి రమణకవులకును గ్రంథాలయోద్యమమున మమ్ము ప్రోత్సహించిన శ్రీ సూర్యనారాయణ శాస్త్రిగారికిని కృతజ్ఞులము.

గంగాపురము } ఇట్లు విధేయులు
ఓ. బుచ్చారెడ్డి
యతీ నారాయణ రెడ్డి

చెప్పులులేకుండ నడచుట వలన కలుగుహాని

(సి. నరసింహారావుగారు)

వ్యాధులు తరచుగా క్రిముల వలననే కలుగు నని నిర్ధారణ యయినది. వీధులలో పడియుండును మ్మి పేడకలు, ఎండుగడ్డి పోచలు, మున్నగు చెత్తలో యాక్రిములుత్పత్తి పెరుగుచుండును. వాన కురియగానే యవియన్నియును జనులుపయోగించు జలాశయములలోనికి కొట్టుకొని పోవును. కావున వీధులలోని గుమ్మ, చెత్త, మున్నగునవి మనుష్యుల ఆరోగ్యమునకు మిక్కిలి హానికరములు. కుష్టు, సవాయి, ఉబ్బసము, క్షయ, బోదకాలు, మున్నగు హానికరములగు వ్యాధులు కలవారు వీధులలో నడచుటవలన వారిలోనుండు ఆయావ్యాధుల క్రిములు వీధులలో చేరియుండును. అందువలన కాలికి చెప్పులు లేకుండ వీధులలో నడచినచో ఆక్రిములు ధూళిలో కలసి కాళ్లకంటుకొని అచటనుండి యిండ్లలో చేరును. కాలికి జోడు తొడిగినచో ఈ ఉపద్రవము లేకుండపోవును. ఈ దురభ్యాసములు న్యాయమనుకొని ఆలోచింపక ఒక జతయు చెప్పులు కొని తొడుగుకొనినచో ఆ వ్యాధులు కలుగకుండ పోవును. మిక్కిలి కష్టపడిన మంగళములు తగ్గిపోవును. మన దేశములో శీతోష్ణస్థితినిబట్టి మనుష్యుని శరీరమునందలి ప్రతిభాగమునకును, సూర్యకాంతియును, గాలియును బాగుగ తగులుచుండవలెను. అందుచేత తోలు చెప్పులును (షూస్) కాళ్లకు చాల అనుకూలముగా నుండును. ముఖ్యముగ కావలసినది అనగా భూమిమీద ఆనగూడదు. అనగా పాదము కప్పుకొనుట యుండదు. చెన్నపురిలో మహిళాకోటులలోను అప్పుడప్పుడు ఆ చెప్పులు సరిగా నుండును. ఇప్పటి నవనాగరికులు కాళ్లకు మేజోళ్లను, బూట్సులను, తొడిగికొనుచున్నారు. అవి మన దేశమునకు తగినవి కావు. ఆంగ్లదేశము వంటి శీతల దేశములకు అవి అవసరము. మేజోళ్లు తొడుగుట వలన అవి చెమటచే తడిసియుండును. తడిసినందున వాటికి మురికి పట్టును. అందుచేత చెమట వలన చర్మమునకు రాపిడి కలుగును. అట్లైన అనేక విధములగు చర్మవ్యాధులు కలుగును. అట్లు కలుగకుండ వలెనన్న వానిని ప్రతిరోజును ఉతికి ఆరవేయవలసి యుండును. సాధారణముగ మేజోళ్లను తొడుగువారు అట్లు చేయనే చేయరు. మేజోళ్లను బూట్సును తొడుగువారు వానితోనే పడకగదుల లోనికి పోయి వాని నడచుట విశేషము. అందు వలన వానితో పాటు క్రిములు కూడ పడకగదులలోనికి పోవును. ఆ చెప్పులు, మైజారులు, మున్నగు వానిని వసారా వీధిలోనే విడిచి లోనికి పోవలెను. అందు వలన క్రిములు లోనికిరావు. ఇదివరకే మన తాతల ప్రాచీనకాలములో పడకగదులలోనికి చెప్పులతో పోవుట గుమ్మములో కాళ్లను చేతులను కడుగుకొని లోనికి వచ్చుట ఆచారము. ఇప్పటికిని కొందరు పెద్దవారు యిట్లనే చేయుచుందురు. ఇంగ్లీషువారే కొందరు ఇండ్లలో వీధి వసారాలోనే కొళాయిలను పెట్టించెదరు. ఇది మిక్కిలి మంచి పద్ధతిగాని మనలో పాశ్చాత్య నాగరికత ముదిరి దినదినము అత్యుత్తమముగు యీ సదాచారము నశించిపోవుచున్నది. ఈ నాగరికతా పిశాచము యిప్పటివారి నావేశించి చాల అనర్థకములను తెచ్చిపెట్టుచున్నది. ఇప్పటికైన కనులువిప్పి మావి నిజము గ్రహించి ఆరోగ్య ప్రవర్ధకములగు సదాచారములను జనులవలంబించవలెనని నిరంతరము రోగపీడితులగుటకై, దుర్జనులై, అకాలమరణమునకు పాలగుట నిశ్చయము. భగవంతుడిక నైన దేశీయులకు యిట్టి వివేకము కలుగజేయు గాక!

రెడ్డివారిలో విపరీతి
గాంధర్వ వివాహము

మహబూబు నగరు జిల్లా గంగాపురము వాసులగు పోటాటి రెడ్డివారు నగు మస్నము రామచంద్రయ్యగారు తమచెల్లెలు చెన్నక్రిష్ణమ్మయను వీడు సంవత్సరముల చిన్న దానిని అక్కగారితో శుభకార్యమునకు అత్రాఫుబల్దా జిల్లా దారూరు తాలూకా బొరువాడికి బంపిరి. అక్క పేరు ఎల్లమ్మ. ఈమె భర్త దమ్మారెడ్డి చెన్నక్రిష్ణమ్మను బంధువులకు ఎవరికి తెలియకుండ రహస్యముగా వివాహము చేసికొని బంధువులందరకును దరువాత తెలిపెను. దమ్మారెడ్డి నలుబదియైదు సంవత్సరములు దాటిన ముసలి. చెన్నక్రిష్ణమ్మకు ఏడు సంవత్సరములు నిండలేదు. ఈ అక్రమము విన్నంతనే అన్నయగు పోషకుడగు మస్నము రామచంద్రయ్య బొరువాడికి బోయి చెన్నక్రిష్ణమ్మ మెడలోని సూత్రము త్రెంచి పారవేసి వెంటనే తనయింటికి గంగాపురమునకు తీసికొనివచ్చెను. ఇప్పుడు దమ్మారెడ్డిగారు రెడ్డివారికి ప్రముఖులను దాను చెన్నకృష్ణమ్మను గాంధర్వ వివాహము చేసుకొంటినని యును రామచంద్రయ్య సూత్రము త్రెంచివేయుట అక్రమమని యును జాబులు వ్రాయుచున్నాడు. ఈ అక్రమ వివాహము ప్రభవ సంవత్సర చైత్ర శుద్ధ గురువారము జరిగినది. పిల్లను సంబంధించిన దక్క బంధువుల కెవరికి ఈ వివాహ విషయము తెలియనే తెలియదు. మస్నము రామచంద్రయ్యగారు తన చెల్లెలికి శాస్త్రోక్తముగా వివాహము జరుపుటకు సిద్ధముగా నున్నారు. నలుబదియైదేండ్లు నిండిన దమ్మారెడ్డి ఏడేండ్ల చెన్నక్రిష్ణమ్మ మరహస్యముగా నుండాకే తాను గాంధర్వ వివాహము గావించితినని చెప్పుకొనుట చాల అజ్ఞానము. ఈ యక్రమ వివాహము రెడ్డి జాతికంతయును నవమానకరముగాన చెన్నకృష్ణమ్మను పోటాటి రెడ్డివారిలో విద్యాబుద్ధులుగల యువకునకు ఒసగి శాస్త్రసిద్ధముగు వివాహము జరుపుటకు రామచంద్రయ్యగారు నిశ్చయించి సంఘము యొక్క అనుమతి కొరకు నిరీక్షించుచున్నారు. సంఘసంస్కరణ పరాయణులగు రెడ్డి మహాశయులు తమ భావములతో తమ యంగీకారము తెలిపి, చెన్నక్రిష్ణమ్మను దగిన వరుని కొసంగుటలో తోడ్పడుట ధర్మము. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరములు మస్నెం రామచంద్రా రెడ్డిగారు జటువర్త పోష్టు గంగాపురము. మహబూబునగరు జిల్లా అను చిరునామాకు జరుపగలరు. మేము స్వయముగా; గాంధర్వ వివాహము పేర వంచితురాలైన చెన్నక్రిష్ణమ్మను చూచినారము. వయస్సు ఏడు సంవత్సరము లుండును. రూపవతి. గంగాపురములోని రెడ్డి ప్రముఖులీబాలకు వివాహము శాస్త్రోక్తముగా జరుపుట కాలోచించి యున్నారు. చెన్నక్రిష్ణమ్మను బొరువాడి దమ్మారెడ్డి వివాహ మాడినది మిగుల రహస్యముగాను బంధువులు పోషకులు అగువారి యభిప్రాయము నెరుగకయు గానియు పెండ్లియైన వెంటనే బాలిక యన్నయగు రామచంద్రయ్య సూత్రచ్ఛేదనము గావించెనని యు నగర వాసులవలన ప్రత్యేకించి వినియున్నారము. ఈ విషయము యొక్క వరుని ప్రసాదింపుమనుచు రెడ్డి ప్రముఖులు యాలోచించి కర్తవ్యవిధముల విజ్ఞానవంతులైన యువకున్న రెడ్డిజాతిలో ఇట్టి అక్రమములు జరుగకుండ జూడగోరుచున్నారము.

ఇట్లు

కేశవాద్రిరమణారావులు

సూర్యనారాయణ శాస్త్రి

విశేషములు

టొకియో (జపాను రాజధాని) నగరమందు లక్షలాది స్త్రీలును, పురుషులును, నౌకర్లు గలరు.

పాలమూరు పోలీసునుండి తెలంగాణ పండితులకు స్వర్ణపత్రము ప్రదానము చేయబడెను.

వృక్షములనుండి పత్రికలు

ఒక పేరుగల మిల్లువారు కొంత వృక్షములను పాతిపెట్టి వాని నుండి పత్రికలుగా మారునట్లు చేసి చూపిరి. అవి పత్రిక వాడుకకు యోగ్యములుగా చేయబడెను. పదిగంటలకు పత్రికలు సిద్ధమై విక్రయమునకు బజారునకు వచ్చెనట.

బక్రీదు పండుగ శాంతముగ గడచెను.

పెద్ద పట్టణములయందు పోలీసువారు ఏర్పాట్లు చేయబడెను. కొన్ని ప్రదేశములయందు సైన్యము కూడ నుంచబడెను. ఏ అల్లరి లేకుండ పండుగ శాంతముగ గడచినది. ఢిల్లీయందు హిందువులు మహమ్మదీయుల మధ్య జరిగిన లాహోరు, అలహాబాదు అమృతసరము, సంయుక్త ప్రాంతములు కలకత్తా మున్నగు చోట్ల శాంతము గడచినది

జ్యోతిషము.

జాతకఫలవలు.

అనుభవముమీద మీకే తెలియగలదు.

యోగ్యతా పత్రము.

పండిత, జ్యోసి. ఐ. వి. ఆర్ శర్మగారికి

ఆర్యా, మీరు నాకు చెప్పిన సాంఖ్య శాస్త్రప్రకారము వాసివారాము మీకు నుడివి నితేదియందు ప్రయత్నముగ సంఘటించినది. నా జన్మ జాతకము గాని తిథివార నక్షత్రములుగాని యెట్టివో యెరుంగని నాయట్టివానికి చెప్పిన విషయముల్ల, యనుభవ పొందితివై సత్యము నేనెంతయు యభినందించు చున్నాడను. జ్యోతిష శాస్త్రము నందభిమానములేని నాసోదరులు విమయవివేకత నీక మీదనైన, నాయట్టి యనుభవజ్ఞుల జూచి యైన నిమ్మకొనగలరని నమ్ముచున్నాడను శ్రీయుత శర్మగారి చిరకాలానుభవ ఫలరసము నాస్వాదించి త్రికాలజ్ఞులై వరలుటకు నాసోదరులనే హెచ్చరించు చున్నాడను:

ఇట్లు

20—5—27 }
సికింద్రాబాదు }

యస్. యస్. మూర్తి.
టీచర్. మహబూబ్ కాలేజీ. సికింద్రాబాద్

రుసుముల వివరములు.

(1) ఒక సంవత్సరమునకు విధశా ఫలములను జీవితకాలములోనచ్చు ముఖ్యాంశములను ఆయుః పరిమితియు, వ్యాపారాదుల వృద్ధిక్షయములు లాభ నష్టములు వ్రాయుటకు	రు. 5	0	0
(2) జాతకములేని వారికి సాంఖ్య శాస్త్రప్రకారము ఒక సంవత్సరమునకు జాతకము వ్రాయుటకు.	5	0	0
(3) రాజసంవత్సరములకు విధశాఫలములు వ్రాయుటకు	6	0	0
(4) 5 సం॥ విధశాఫలములు వ్రాయుటకు 1 పటముతో సహా	15	0	0
(5) ఒక మహాదశకు అంతరదశా ఫలములుగా వ్రాయుటకు	20	0	0
(6) ఒక మహాదశకు విధశా ఫలములు విపులముగా వ్రాయుటకు	30	0	0
(7) పూర్తి జాతకమునకు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి అంతరదశాఫలము వ్రాయుటకు	50	0	0
(8) సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటము సోదసు వర్గుల సమయములు అవస్థలు మొదలగునవి కట్టి విధశా ఫలములు వ్రాయుటకు	225	0	0
(9) సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటములు సోదసు వర్గులు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి మాస ఫలములు వ్రాయుటకు	500	0	0

సంవత్సరము మాసము దినము జన్మ ఘడియలు పుట్టిన స్థలము తెలియజేయవలెను:


పై ఉదహరించిన పైకం కంపెనీ రూపాయలు.

మరా:—ఉదయం 8—30 గం మొదలు 11—30 వరకును మధ్యాహ్నము 2½ మొదలు 6 గంటల వరకు వచ్చి ఆర్డరు వగైరాలు యివ్వవచ్చును. ఆర్డర్లు ఇచ్చేవారు ఆర్డరుతో సహా సగము పీజు జమ ఇవ్వవలెను. లేక పోష్టు మనియార్డరు ద్వారా పంపవచ్చును.

వలయువారు ఈ దిగువ చిరునామాకు వ్రాయుడు.

పండిత జ్యోసి. ఐ. వి. ఆర్ శర్మ.
దైవజ్ఞులు
8272 న్యుబికు వీధి, సికింద్రాబాదు.

డీసేన్‌గారి గృహౌషధశాల



ఇంకు విస్వన్నక్తిం తయారు చేయబడిన రెండౌషధములు గలవు. కలిపిన ఒక కౌషధశాలచే పలుగు లాభము పొందవచ్చును. వీనిని అనగ ముస పట్టి ముక్తిసముచేసినా, ఒకటినో ఉపయోగించిన ఏ వ్యాధి అయినను కొన్ని తారాలులనలనె తప్పుట్టును. చాల మట్టుకు ఒక తారాలు వలనే గుణము కలుగును. వారమూలు రోగములకు ఒకటి రెండు. తారాలులు సరిపోవును. ఇట్టి యౌషధము ప్రతివాని జీవితావసరములలో నొకటి గాదని యున్నదా కనుక ఒక పాకెటు కొని మీ యింటి యందుంచుడు. వెల రు ౧—౮—౦ మాత్రమే. జిల్లాలయందు ఏజెంట్లు కావలెనును

పి. పి. రాజ్ అండు కో.
నెం, ౨౮ స్టేషన్ రోడు, నాంపల్లి హైదరాబాదు (దక్కన్)

హైదరాబాదు

బజారు ధరలు.

కోడూరవు లక్ష్మీనరసయ్యగారు.
వర్తకులు ఉస్మానుగంజ హైదరాబాదు.

ధరలన్నియు హాలీలు.
పల్లా — ౧౨౧ సేర్ల తూకం
సేరు—౮౦ తులములు.

(జ్యేష్ఠ శు॥ ౧౪)	ధరలు.
పెద్దకందిపప్పు	సేరు ౩౦ ౯ ౦
చిన్నకందిపప్పు కొత్తవి	౩౦ ౦ ౦
నాపకరాం బియ్యము	౨౬—౨౪ వరకు
కొశిపినోడిబియ్యము	౨౮—౩౦ ,,
యిలాయిలీ పలుకు చిన్నవి	౨౮ ౦ ౦
జీనసన్న బియ్యము	౨౪—౯, ౨౯ ,,
గపుడబియ్యము	౨౫—౨౬ ,,
పినోడిబియ్యము	౪౫—౫౦ ,,
అనుకొటుబియ్యము	౨౮—౩౦ ,,
రామసాగరాలు పాలిని	౨౯ ,,
సన్నమిరిచి	౯౦—౮౦ ,,
లంకపప్పు	౧౯ ౨ ౦
మినుములు	౧౪ ౯ ౦
శనగలు కొత్త విపరబెళ	౨౧ ౪ ౦
లంకలు	౧౬ ౨ ౦
యుర్రిగోధుమలు కొత్తవిగాళ	౨౭ ౦ ౦
శరబతిగోధుమలు	౨౫ ౦ ౦
బన్సీగోధుమలు	౩౦—౩౧ వరకు
మక్క—గోధుమలు	౨౪ ౦ ౦
జలాలియగోధుమలు	౨౬—౨౪ వరకు
పచ్చజొన్నలు	౧౩ ౧౨ ౦
ఉల్లిగడ్డ	౮—౯, ౧౦ వరకు
నువ్వులు తెల్లవి	౪౨ ,,
పెసలు పచ్చవి	౨౨ ,,
గడ్డినువ్వులు	౨౮—౩౦ ,,
తెల్లవులుపలు	౧౪ ౦ ౦
నల్లవులుపలు	౧౪—౯, ౧౫ వరకు
పసుపు	౨౬ ,,
బెల్లము కొత్తవి	౨౪ ౦ ౦
కరినులు కొత్తవి	౨౪ ౪ ౦
అలుసందలు	౨౦ ౦ ౦
చింతపండు కొత్తవి	౨౧ ౦ ౦
కుసుములు	౨౦ ౦ ౦
మెంతులు శే ౧౬	౪ ౯ ౦
అమిదం శే౧౨	౬ ౦ ౩
ధనియాలు శే౧౬	౯—౯, ౮ వరకు
పంచదార శే౧౨	౩ ౧౨ ౦
ఎల్లిగడ్డ శే౧౨	
నెయ్యి నెం ౧, శే ౪౦	౬౩ ౦ ౦
నెయ్యి నెం ౨ శే ౪౦	౪౦ ౦ ౦
అల్లం శే ౧౨	౪ ౪ ౦
వెండి తు ౧౦౦	౩౧ ౧౧ ౬
బంగారం తు॥౧ కి ౨౬	[illegible] ౯ ౦
సావరిను కంపెని	౧౩ [illegible] ౦
నోట్లు	౧౯ ౧౪ ౦
హాలిండీ	౯ ౧[illegible]

[illegible]　　　[illegible]

సులోచనములు



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది [illegible] అట్టివ్వి యేది వస్తువు రోగ నివారణకై దోష నివారణకై [illegible] తల్లులకు [illegible]

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం"

కన్నులు! కన్నులు! కన్నులు!

అని మీ [illegible] ఆలోచించితిరా? అట్టి కన్నుల [illegible] రోగముండి [illegible] అత్యవసర [illegible] రోగము [illegible] ఈ రోగములు [illegible] శాస్త్రోక్త ప్రకారము సులోచనములు [illegible] దొరుకును

[illegible] సులోచనములు కంపెని,

జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

[illegible]　　　[illegible]

కామినియా సూనె.

[illegible] ఆరోగ్యమైన వాసనద్రవ్యము [illegible] కాపాడును, [illegible] కేశ [illegible] నిమ్మను

[illegible] మనోహరమైన సువాసనగలది [illegible] ఉత్సాహమును, [illegible] కలిగించును

హెచ్చరిక — కామినియా నూనె ప్రతి పట్టణ [illegible] ప్రతి [illegible] "ఇది సరసము [illegible]" అని [illegible] తప్పక [illegible]

హోల్ ఏజంట్లు —
ఆంగ్లో ఇండియన్ [illegible] కంపెని

[illegible] మార్కెటు,

[illegible]

హోల్ ఏజంట్లు —

పూర్ణదాస్ రంఛోడుదాస్.

[illegible]

హైదరాబాదు.

ఉత్తమ గ్రంధములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకుచుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

[illegible] సోమనాథకవి వెల ౨-౦-౦
(౧౭౦౦ పుటల [illegible] గ్రంధము)
బ్రహ్మోత్తర ఖండము　,, ౧-౮-౦
[illegible]　,, ౧-౦-౦
పద్మ పురాణము　,,　,, ౧-౦-౦

వెలలన్నియు [illegible]

[illegible]

మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము.

[illegible] హైద్రాబాదు దక్కన్

విత్తనములు

వర్షకాలపు మొలకలు

[illegible] అన్ని విధముల [illegible]

ఎం ఆర్ [illegible] ఎఫ్ ఆర్ ఎచ్ ఎస్ (లండన్)

తో టవ్యవసాయ నిపుణుడు

హాయిసు హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,

[illegible] ఆఫీసు సమీపము.

౧౧౨ జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుము

"ఇలియాస్ కంపెనీ"

[illegible]

హిందూ దేశమందు [illegible] ప్రశంసింపబడిన, [illegible] అన్నిరకముల [illegible] దొరకును

ఏజంట్ — [illegible]

[illegible]

సికింద్రాబాదు (దక్కన్)

రబ్బరు స్టాంపులు



మావద్ద అన్ని విధముల రబ్బరు స్టాంపులు [illegible] తయారు చేయబడును. [illegible]

[illegible] కంపెని, రబ్బరుస్టాంపు [illegible]

[illegible]

హైద్రాబాదు.

మిడిలు

తరగతి తెలుగు సనాతన ధర్మము.
[illegible] అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంధము.　వెల. 1-0-0

[illegible] (చిత్రకధలు)　,, 1-0-0

[illegible]

[illegible] (నిజాం).

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా [illegible] శ్రీ [illegible] గోలకొండ [illegible]

గోలకొండ ప్రెస్

[illegible]

హైదరాబాదు దక్కన్.

ఉచితము

[illegible]

గ్రంథాలయోద్యమము　,, [illegible] ,,

ఈ పుస్తకములు [illegible] త్వరపడుడు

గోలకొండ ప్రెసు

హైద్రాబాదు.

బైజునాథ్ అడు కంపెని.

[illegible] రోడు, హైద్రాబాదు (దక్కన్).

మా వద్ద అన్ని విధముల [illegible] స్టాకులో [illegible] ప్రత్యేక [illegible] మిస్టర్ [illegible] పెయింటింగ్ [illegible] చేయును.

[illegible] కూడ [illegible] చేయగలము

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక

కార్యస్థానము హైదరాబాదు, దక్కన్.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౪

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.